# TET cum TRT - 2018

## LP Special Schools – Telugu - 28-1-2019 (S2)

1. The 24th Tirthankara in Jainism

    1. Rishabhnath
    2. Arishtanemi
    3. Parsvanath
    4. Vardhaman Mahavira

    జైనమతంలో 24వ తీర్థంకరుడు

    1. రిషభనాధుడు
    2. అరిష్టనేమి
    3. పార్శ్వనాధుడు
    4. వర్థమాన మహావీరుడు

2. The gold coins called varahas or pagodas were issued in

    1. The Vijayanagara King's Period
    2. The Delhi Sultanate Period
    3. The Harsha Period
    4. Magadha Empire Period

    వీరి పాలనాకాలంలో వరహాలు, పగోడాలు అను బంగారు నాణెములు జారీ చేయబడినవి

    1. విజయనగర రాజుల కాలం
    2. ఢిల్లీ సుల్తానుల కాలం
    3. హర్షుని కాలం
    4. మగధ సామ్రాజ్య కాలం

3. The ‘Study of Moon’ is called

1. Pedology
2. Selenology
3. Glaciology
4. Hydrology

‘చంద్రుని అధ్యయనం’ ఇలా పిలువబడుతుంది.

1. పెడాలజీ
2. సెలినాలజీ
3. గ్లెసీయోలజీ
4. హైడ్రాలజీ

4. Panama Canal connects these two oceans

1. Indian Ocean and Atlantic Ocean
2. Pacific Ocean and Indian Ocean
3. Antarctic Ocean and Pacific Ocean
4. Atlantic Ocean and Pacific Ocean

పనామా కాలువ ఈ రెండు మహాసముద్రాలను కలుపుతుంది.

1. హిందూ మహాసముద్రము, అట్లాంటిక్ మహాసముద్రము
2. పసిఫిక్ మహాసముద్రము, హిందూ మహాసముద్రము
3. అంటార్కిటిక్ మహాసముద్రము, పసిఫిక్ మహాసముద్రము
4. అట్లాంటిక్ మహాసముద్రము, పసిఫిక్ మహాసముద్రము

5. This state is leading producer of sugar in India

1. Andhra Pradesh
2. Tamil Nadu
3. Uttar Pradesh
4. West Bengal

భారతదేశంలో పంచదార ఉత్పత్తిలో ముందున్న రాష్ట్రం

1. ఆంధ్రప్రదేశ్
2. తమిళనాడు
3. ఉత్తరప్రదేశ్
4. పశ్చిమబెంగాల్

6. The first Comptroller and Auditor General (CAG) of India was

1. Shri V. Narahari Rao
2. Shri Rajiv Mehrishi
3. Shri K. K. Venugopal
4. Shri Sukumar Sen

భారతదేశ తొలి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

1. శ్రీ వి. నరహరి రావు
2. శ్రీ రాజీవ్ మెహ్రిషి
3. శ్రీ కె.కె. వేణుగోపాల్
4. శ్రీ సుకుమార్ సేన్

7. The Chairman of Fourteenth Finance Commission

1. N. K. Singh
2. K. C. Pant
3. C. Rangarajan
4. Dr. Y. Venugopal Reddy

14వ ఆర్థిక సంఘం ఛైర్మన్

1. ఎన్.కె. సింగ్
2. కె.సి. పంత్
3. సి. రంగరాజన్
4. డా. వై. వేణుగోపాల్ రెడ్డి

8. The first Indian who won Nobel Prize in the field of Medicine

1. V.S. Naipaul
2. Dr. Har Gobind Khorana
3. Amartya Sen
4. C.V. Raman

వైద్యరంగంలో మొదటిసారిగా నోబెల్ బహుమతి పొందిన భారతీయుడు

1. V.S. నైపాల్
2. డా॥ హరగోబింద్ ఖొరానా
3. అమర్త్యసేన్
4. C.V. రామన్

9. 'Malabari' is the breed of

1. Pigs
2. Silkmoth
3. Cows
4. Goats (circled)

'మలబారీ' అనునది ఈ జాతికి చెందినది

1. పందులు
2. పట్టుపురుగు
3. ఆవులు
4. మేకలు (circled)

10. The longest day in Northern hemisphere is

1. $21^{st}$ July
2. $21^{st}$ April
3. $21^{st}$ June (circled)
4. $21^{st}$ March

ఉత్తరార్ధగోళంలో దీర్ఘ పగటికాలం గల రోజు

1. జులై 21
2. ఏప్రిల్ 21
3. జూన్ 21 (circled)
4. మార్చి 21

11. India supported Mauritius in the claim over this island in the International Court of Justice on September 6, 2018

1. Pamban Island
2. Chagos Islands
3. Little Nicobar Island
4. Lakshadweep Islands

సెప్టెంబరు 6, 2018న అంతర్జాతీయ న్యాయస్థానంలో ఈ దీవి విషయమై భారతదేశం మారిషస్‌ను సమర్థించినది

1. పంబన్ దీవి
2. చాగోస్ దీవులు
3. చిన్న నికోబార్ దీవి
4. లక్షద్వీప్ దీవులు

12. 'World Teacher's Day' is observed on

1. 5th October
2. 5th September
3. 5th August
4. 15th August

'ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని' ఈ రోజు పాటిస్తారు

1. అక్టోబరు 5
2. సెప్టెంబరు 5
3. ఆగష్టు 5
4. ఆగష్టు 15

13. In Uranium - 235, fission occurs when it is bombarded with

1. a fast proton
2. a fast neutron
3. a slow neutron
4. a photon

దీనిచే తాడనము చెందించినపుడు యురేనియం – 235లో విచ్ఛిన్నం జరుగుతుంది.

1. వేగవంతమైన ప్రోటాను
2. వేగవంతమైన న్యూట్రాను
3. తక్కువ వేగం గల న్యూట్రాను
4. ఒక ఫోటాను

14. The Indian Olympic Association was established in the year

ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ స్థాపించబడిన సంవత్సరం

1. 1900
2. 1927
3. 1946
4. 1947

15. ‘Knock’ is the term related to this sport

1. Cricket
2. Tennis
3. Polo
4. Boxing

‘నాక్’ అనే పదం ఈ ఆటకు సంబంధించినది

1. క్రికెట్
2. టెన్నిస్
3. పోలో
4. బాక్సింగ్

16. The short – range surface to surface ballistic missile developed by DRDO is

1. Brahmos
2. Nirbhay
3. Shaurya
4. Agni VI

డి.ఆర్.డి.ఓచే తయారు చేయబడిన భూతలం నుండి భూతలంపైకి ప్రయోగించబడే షార్ట్‌రేంజ్ బాలిస్టిక్ క్షిపణి

1. బ్రహ్మోస్
2. నిర్భయ్
3. శౌర్య
4. అగ్ని VI

17. The ratio of the length to the height (width) of the Indian National Flag shall be

భారత జాతీయ పతాకం పొడవు వెడల్పుల నిష్పత్తి

1. 2 : 1
2. 1 : 3
3. 3 : 2
4. 1 : 2

18. Indian President launched 'Solar Charkha Mission' on June 27, 2018 in

1. Mumbai
2. New Delhi
3. Kolkata
4. Chennai

జూన్ 27, 2018న భారత రాష్ట్రపతిచే 'సోలార్ చర్ఖా మిషన్' ఆవిష్కరించబడిన ప్రదేశం

1. ముంబయి
2. న్యూఢిల్లీ
3. కోల్‌కతా
4. చెన్నై

19. This Indian Organisation has launched a solar calculator app recently

సోలార్ క్యాలుక్యులేటర్ ఆప్‌ను ఇటీవల ప్రారంభించిన భారతదేశ సంస్థ

1. DRDO
2. HRD
3. ISRO
4. NCERT

20. This actress won Oscar Award - 2017

1. Emma Stone
2. Diane Kruge
3. Zaira Wasim
4. Charlotte Rampling

2017 ఆస్కార్ అవార్డు గెలుచుకున్న నటి

1. ఎమ్మా స్టోన్
2. డైనే క్రుగ్
3. జైరా వసీం
4. చార్లోట్ రాంప్లింగ్

21. Which of the following is called the book of Priests?

1. Samaveda
2. Rigveda
3. Atharvaveda
4. Yajurveda

ఈ క్రింది వానిలో ఏది అర్చకుల (Priests) పుస్తకంగా పిలువబడింది?

1. సామవేదం
2. ఋగ్వేదం
3. అధర్వణవేదం
4. యజుర్వేదం

22. Which of these is also known as 'Report by the Central Advisory Board of Education'?

1. Hartog Committee Report
2. Sargent Committee Report
3. Wood's Despatch
4. Hunter Commission Report

క్రింది వానిలో 'సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ నివేదికగా' కూడా పిలువబడుతున్నది

1. హార్టాగ్ కమిటీ రిపోర్ట్
2. సార్జంట్ కమిటీ రిపోర్ట్
3. ఉడ్స్ డిస్పాచ్
4. హంటర్ కమిషన్ రిపోర్ట్

23. Which of these is essential for ensuring a learning environment that addresses children's diverse needs?

1. Teacher autonomy
2. Teachers' qualification
3. Teacher teaching techniques
4. Teachers' experiences

పిల్లల విభిన్న అవసరాలకు అనుగుణంగా ఒక అభ్యసన వాతావరణాన్ని నిర్ధారించుటకు అవసరమైనది

1. ఉపాధ్యాయుని స్వయంప్రతిపత్తి
2. ఉపాధ్యాయుల అర్హతలు
3. ఉపాధ్యాయుని బోధనా మెలకువలు
4. ఉపాధ్యాయుల అనుభవాలు

24. One of the following state / states is under purview of RIE Ajmer for teacher education and other educational requirements

1. Jharkhand and Chattisgarh
2. Kerala and Tamilnadu
3. Sikkim and Tripura
4. Jammu and Kashmir

ఉపాధ్యాయుల విద్య మరియు ఇతర విద్యా అవసరాల కోసం RIE అజ్మీర్ పరిధిలోగల రాష్ట్రం / రాష్ట్రాలు

1. జార్ఖండ్ మరియు చత్తీస్‌గర్
2. కేరళ మరియు తమిళనాడు
3. సిక్కిం మరియు త్రిపుర
4. జమ్ము మరియు కాశ్మీర్

25. When a value arise out of man's desire for self-sustenance, self- preservation which includes food, clothing, health, strength and sex, it is said to be

1. Intrinsic value
2. Instrumental value
3. Organic value
4. Personal value

తిండి, గుడ్డ, ఆరోగ్యం, బలం, లైంగికత మొదలైన స్వీయజీవనోపాధి మరియు స్వీయ సంరక్షణ సంబంధ మానవ కోరికల నుండి ఉత్పన్నమైన విలువ

1. అంతర్గత విలువ
2. సాధనోపయోగ విలువ
3. ఆర్గానిక్ విలువ
4. వ్యక్తిగత విలువ

26. This has conducted a base- line status survey in 1979-80 before starting National Population Education Project

1. UGC
2. NCTE
3. NCERT
4. UNICEF

నేషనల్ పాపులేషన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు ప్రారంభించటానికి పూర్వం 1979-80 లో ఇది బేస్ లైన్ స్థాయి సర్వే (base- line status survey) నిర్వహించింది

1. యు. జి. సి (UGC)
2. ఎన్. సి. టి. ఇ (NCTE)
3. ఎన్. సి.ఇ. ఆర్. టి (NCERT)
4. యూనిసెఫ్ (UNICEF)

27. In the context of RTI Act 2005, what is the term used for a formal writing- any fact or proceeding; a book of such writings; past history; memory; remembrance etc.

1. Sample
2. Material
3. Work
4. Record

సమాచార హక్కు చట్టం 2005 అనుసరించి, ఏదైనా వాస్తవం లేదా ప్రోసీడింగ్, అటువంటి రచనలుగల పుస్తకం, గత చరిత్ర; జ్ఞాపకశక్తి, గుర్తుతెచ్చుకోవడం మొదలగు సాధారణ రచనల కోసం ఉపయోగించే పదం ఏది.

1. నమూనా (Sample)
2. పదార్థము (Material)
3. పని (work)
4. రికార్డు (record)

28. As per RTE Act 2009, this should be the distance norm for Class VI to VIII students to access school education nearby their habitations

1. 1 kilometer
2. 2 kilometers
3. 3 kilometers
4. 4 kilometers

విద్యాహక్కు చట్టం-2009, ఆరు నుండి ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులకు తమ నివాసాలనుండి ఇంత దూరంలో పాఠశాల అందుబాటులో ఉండాలనే నిబంధనను తెల్పింది.

1. ఒక కిలోమీటరు
2. రెండు కిలోమీటర్లు
3. మూడు కిలోమీటర్లు
4. నాలుగు కిలోమీటర్లు

29. According to NCF 2005, teaching methods for primary grades should be

1. Memory based
2. Inclined towards rote learning
3. In a participative and discussion-oriented mode
4. As a lecture- cum- demonstration method

NCF 2005 ప్రకారం, ప్రాథమిక తరగతులలో బోధనాపద్ధతులు ఈ విధంగా ఉండాలి.

1. జ్ఞాపకశక్తి ఆధారితంగా
2. కంఠస్థ అభ్యసన దిశగా
3. భాగస్వామ్య మరియు చర్చ ఆధారితంగా
4. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి వలె

30. One of the following is not a style in throwing a shot put

1. Parry O'brien style
2. Sitting style
3. Disco style
4. Standing style

క్రింది వానిలో ఒకటి షాట్‌పుట్ విసరటంలోని శైలికాదు

1. ప్యారి ఓ బ్రెయిన్ శైలి
2. సిట్టింగ్ శైలి
3. డిస్కో శైలి
4. స్టాండింగ్ శైలి

31. At this stage, lot of differences in “gender roles” is more visible in Physical development

1. 13 to 18 years
2. 3 to 5 years
3. 6 to 12 years
4. 14 to 16 years

ఈ దశలో, భౌతిక వికాసానికి సంబంధించిన “లింగ సంబంధ పాత్రల” మధ్య తేడాలు ఎక్కువగా కనిపిస్తాయి.

1. 13 నుండి 18 సంవత్సరాలు
2. 3 నుండి 5 సంవత్సరాలు
3. 6 నుండి 12 సంవత్సరాలు
4. 14 నుండి 16 సంవత్సరాలు

32. The view that the mind is made up of many small components such as individual sensations and perceptions are referred to

1. Functionalism
2. Structuralism
3. Psychoanalysis
4. Behaviourism

మనస్సు వ్యక్తిగత సంవేదనలు, ప్రత్యక్షాల వంటి అనేక స్వల్ప అంశాలను కలిగి ఉంటుందనే దృక్పథానికి సంబంధించినది

1. కార్యకరణవాదం
2. సంరచనాత్మకవాదం
3. మనోవిశ్లేషణావాదం
4. ప్రవర్తనావాదం

33. One of the following is not a stage in the process of memory

1. Encoding
2. Retrieval
3. Recognition
4. Retention

'స్మృతి' ప్రక్రియలోని దశ కానిది

1. ఎన్‌కోడింగ్
2. జ్ఞప్తికి తెచ్చుకోవడం
3. గుర్తింపు
4. ధారణ

34. The following law of learning emphasizes the need of repetition and drill work in the process of learning

1. Law of effect
2. Law of exercise
3. Law of readiness
4. Law of multiple response

అభ్యసన ప్రక్రియలో పునరావృతము మరియు డ్రిల్‌వర్క్‌కు ప్రాధాన్యమిచ్చిన అభ్యసన సూత్రము

1. ఫలిత నియమము
2. అభ్యాస నియమము
3. సంసిద్ధతా నియమము
4. బహుళ ప్రతిస్పందన నియమము

35. According to Freud, the part of the mind responsible for moral and ethical aspects of the 'Psyche' is

1. Id
2. Ego
3. Super Ego
4. Libido

ఫ్రాయిడ్ ప్రకారం 'సైకి' యొక్క నీతి మరియు నైతిక అంశాలకు సంబంధించిన విషయాలకు బాధ్యతవహించే మనస్సు లోని విభాగము

1. అచిత్తు
2. అహం
3. అధ్యహం
4. లిబిడో

36. The ear serves as a guide to the accurate control of

1. Auditory mechanism
2. Sensory mechanism
3. Speech mechanism
4. Communication mechanism

చెవి దీనిని నియంత్రించడానికి మార్గదర్శకంగా పనిచేస్తుంది

1. శ్రవణ మెకానిజం
2. ఇంద్రియ మెకానిజం
3. భాషణ మెకానిజం
4. కమ్యూనికేషన్ మెకానిజం

37. AVT stands for

1. Auditory Verbal Test
2. Auditory Verbal Therapy
3. Auditory Visual Treatment
4. Auditory Visual Therapy

AVT అనగా

1. ఆడిటరీ వెర్బల్ పరీక్ష
2. ఆడిటరీ వెర్బల్ థెరపీ
3. ఆడిటరీ విజువల్ ట్రీట్‌మెంట్
4. ఆడిటరీ విజువల్ థెరపీ

38. The system that provides better alternative for classroom amplification is

1. Group hearing aid system
2. Loop induction system
3. F.M. System
4. Infrared system

తరగతి గదిలో శబ్ధ వృద్ధీకరణకు మంచి ప్రత్యామ్నాయాలు అందించే విధానము

1. సమూహ వినికిడి యంత్ర వ్యవస్థ
2. లూప్ ఇండక్షన్ వ్యవస్థ
3. F.M. వ్యవస్థ
4. పరారుణ వ్యవస్థ

39. Control of pitch, loudness, duration are referred to as

(1.) Non-segmental features

2. Segmental features

3. Supra segmental features

4. Fluency features

పిచ్, పెద్ద శబ్ధాలు, కాలవ్యవధుల నియంత్రణను వీనికి చెందినవిగా సూచిస్తారు

(1.) నాన్ – సెగ్మెంటల్ లక్షణాలు

2. సెగ్మెంటల్ లక్షణాలు

3. సూప్రా – సెగ్మెంటల్ లక్షణాలు

4. ఫ్లూయన్సీ లక్షణాలు

40. Education that can be treated as an evolutionary process in the service of children with disabilities

1. Higher Education

2. Special Education

3. Integrated Education

(4.) Inclusive Education

వైకల్యాలున్న పిల్లల సేవలో పరిణామ ప్రక్రియగా పరిగణించబడే విద్య

1. ఉన్నత విద్య

2. ప్రత్యేక విద్య

3. ఏకీకృత విద్య

(4.) సమ్మిళిత విద్య

41. కనుపర్తి వరలక్ష్మమ్మ కలంపేరు

1. భారతి
2. గృహలక్ష్మి
3. లీలావతి
4. వసుమతి

42. కింది వానిలో యుష్మదర్థక సర్వనామాలు

1. నీవు, మీరు
2. నేను, మేము
3. అతడు, ఆమె
4. నేను, ఆమె

43. శత్రుఘ్నుని భార్యయైన శ్రుతకీర్తి తండ్రి

1. జనకుడు
2. కుశధ్వజుడు
3. సింహధ్వజుడు
4. మకరధ్వజుడు

44. రాజకీయ కవితారంగాలనే జోడు గుర్రాల సవారీలో ప్రతిభచూపినవారు

1. మహాశ్వేతాదేవి
2. దుర్గాబాయి దేశ్‌ముఖ్
3. సంగం లక్ష్మీబాయి
4. సరోజినీనాయుడు

45. “నేను కాపాడతానని పావురానికి మాట ఇచ్చాను” అని అన్నాడు శిబి.
ఈ వాక్యాన్ని పరోక్ష కథనంలోకి మార్చిన రూపం

1. “తాను కాపాడతానని పావురానికి మాట ఇచ్చాను” అని అన్నాడు శిబి
(2.) తాను కాపాడతానని పావురానికి మాట ఇచ్చానని అన్నాడు శిబి
3. నేను కాపాడతానని పావురానికి మాట ఇచ్చానని అన్నాడు శిబి
4. తాను కాపాడనని పావురానికి మాట ఇచ్చానని అన్నాడు శిబి

46. పరుషాక్షరాలకు వర్గ ప్రథమ ద్వితీయాక్షరాలు, శ, ష, స లు తప్ప మిగిలిన హల్లులు కాని, అచ్చులు కాని పరమైతే వచ్చే సంధి

1. అనునాసిక సంధి
2. ష్టుత్వ సంధి
3. శ్చుత్వ సంధి
(4.) జశ్త్వ సంధి

47. సుగ్రీవాజ్ఞ – ఈ జాతీయానికి అర్థం

1. అదుపు లేక పోవుట
2. పదే పదే ఆజ్ఞాపించుట
(3.) తిరుగులేని ఆదేశం
4. తిరుగులేని ఆధిపత్యం

48. హనుమంతుడిని తెలియజేసే అచ్చ తెలుగుపదం

1. పాల మున్నీటి గారాబు పట్టి
2. దుక్కివాలు దాలువు
3. కెంజిగురు విల్తుడు
(4.) గాడ్పు వేల్పు పట్టి

49. “మనసుభద్రమనసుభద్రమయ్యె” ఇందులోని అలంకారం

1. శ్లేష

2. ముక్తపదగ్రస్తము

(3.) యమకం

4. పరికర

50. వలీలు చనిపోయిన రోజున జరిపే ఉత్సవం

1. రజ్జబ్

(2.) ఉర్సు

3. ఈదుల్‌ఫిత్తర్

4. మిలాడినబి

51. కళాకారులు శరీరావయవచాలనము ద్వారా విషయాన్ని వ్యక్తీకరించడం

1. ఆహార్యం

(2.) ఆంగికం

3. వాచికం

4. సాత్వికం

52. బాలవ్యాకర్త దృష్టిలో సంస్కృతంలో లేని సమాసం

(1.) ఉపమాన పూర్వపద కర్మధారయం

2. సప్తమీ తత్పురుషం

3. ఉపమానోత్తరపద కర్మధారయం

4. విశేషణ పూర్వపద కర్మధారయం

53. నెయ్యం – అనే మాటకి ప్రకృతిరూపం

1. స్నేహం (circled)
2. ఊహ్యం
3. సాహాయ్యం
4. నేస్తం

54. రౌద్ర, బీభత్సములు పరుషవర్ణములతో వర్ణింపబడు వృత్తి

1. కైశికి
2. ఆరభటి (circled)
3. భారతి
4. సాత్వతి

55. కింది వానిలో మహాప్రాణాక్షర రహిత సంశ్లిష్ట వాక్యం

1. చీమ కాలుజారి నదిలో పడింది (circled)
2. సుప్రభాతమయింది కాబట్టి పూజకు పూలు కోసుకురా
3. విద్యార్థులు నిలబడి పాఠం విన్నారు.
4. రాత్రి రైలు ఎక్కి వెళ్ళు, లేదా ఇప్పుడే బస్సు ఎక్కి వెళ్ళు

56. వర్షీయసి – అనే మాటకు అర్థం

1. యువతి
2. వర్షంలో తడిచిన స్త్రీ
3. ముసలమ్మ (circled)
4. బిచ్చగత్తె

57. కింది వానిలో 'కోతి, కప్ప' అనే అర్థాలనిచ్చే నానార్థపదం

1. హరి
2. వారి
3. భూరి
4. ఝరి

58. ' ళ, ర, మ, ఱ, వ' అను వర్ణములు ఆ వర్ణములతో మాత్రమే యతి చెల్లుట

1. సరస యతి
2. తద్భవ వ్యాజ యతి
3. రేఫయుత యతి
4. ఎక్కటి యతి

59. "మిత్ర సాహస్రి" గ్రంథ రచన చేసిన వారు

1. దివాకర్ల వేంకటావధాని
2. కొండూరు వీరరాఘవాచార్యులు
3. విశ్వనాథ సత్యనారాయణ
4. రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

60. 'చయము' అను మాటకు పర్యాయ పదాలు

1. ఆకరము, అంతరము
2. సమూహం, కోటగుమ్మం
3. గుంపు, గుచ్ఛము
4. సంగ్రహము, అంతరము

61. "పాకాల చెరువులో పది గుంజలు
ఊపితే ఊగుతాయి, పీకితే రావు" – అనేది

1. సామ్యత
2. ప్రహేళిక
3. లోకోక్తి
4. న్యాయం

62. 'వసుధ' అనే మాటకు వ్యుత్పత్తి

1. పశువులకు స్థానమైనది.
2. పర్వతాలను మోసేది
3. సంపదను ధరించునది
4. వృక్షములను పెంచేది

63. " ..... విని విననివాని చొప్పునఁ జనుమీ" అని ఆవు తన కుమారునకు చెప్పడంలోని ఆంతర్యం

1. చెవిటి వానిలా నటించమనడం
2. ఎదుటి వారిపట్ల అహంకార ప్రదర్శన చేయమనడం
3. పిరికితనం నూరిపోయడం
4. చెడు మాటలకు స్పందించడం అపాయహేతువని తెల్పడం

64. కింది వానిలో 'చదవడం – రాయడం' అనే విద్యాప్రమాణానికి చెందని ప్రశ్న

1. అజంతా చిత్రాలను సేకరించి ప్రదర్శించండి
2. గేయం ఆధారంగా సంబంధిత పదాలను జతపరచండి
3. వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి
4. పాఠంలో కీలకాంశాలను గుర్తించండి

65. 'ఎన' – ఈ మాటకు అర్థం

(1.) సమానం

2. సహాయం

3. ఎంచు

4. ఎఱుక

66. ఒకటి, మూడు పాదాల్లో చివరి రెండు గణాలు ఇంద్ర గణాలే ఉండడం ఈ పద్య లక్షణం

1. కందం

2. తేటగీతి

(3.) ఆటవెలది

4. సీసం

67. నీలిమను భరించేది అనే అర్థాన్నిచ్చే వ్యుత్పత్తి పదం

1. నీరజం

2. నీరదం

3. శృంగం

(4.) భృంగం

68. కింది వానిలో ఉపమాలంకారం కల్గిన వాక్యం

1. జంతువేమో అనుకొని దశరథుడు బాణం వేశాడు.

(2.) మా అమ్మచేతి వంట అమృతంలా ఉంటుంది.

3. మా చెట్టు జామకాయలు పనసపళ్ళంత పెద్దవి

4. అతని కోపాగ్ని లోకాలకు శాపకారణం అయింది

69. 'అమెరికన్ లైబ్రరీ అసోసియేషన్' వారి విశిష్ట పురస్కారమైన 'న్యూ బెరీ మెడల్' గెలుచుకున్న భారతీయ రచయిత.

1. దాసరి అమరేంద్ర
2. ధనగోపాల్ ముఖర్జీ
3. శరత్‌చంద్ర ఛటర్జీ
4. రవీంద్రనాథ్ ఠాగూర్

70. వరుసగా ఏడు సూర్యగణాలు ఉండే పద్యం

1. ఉత్సాహము
2. మానిని
3. వనమయూరము
4. రథోద్ధతము

71. కింది వానిలో గజల్ సాహిత్యంలో 'మక్తా' అనే అభిధానం కలది

1. అంత్యప్రాస
2. నామముద్ర
3. పల్లవి
4. అంత్యచరణం

72. కింది వానిలో ఆమంత్రణోపలక్షిత విభక్తి

1. షష్ఠీ విభక్తి
2. ద్వితీయా విభక్తి
3. సంబోధన ప్రథమా విభక్తి
4. సప్తమీ విభక్తి

73. క్రియారహిత వాక్యాలను ప్రశ్నార్థక వాక్యాలుగా మార్చాలంటే ...

1. వాక్యాంతంలో క్రియను చేర్చాలి
2. పదాంతంలో బహువచనాలను చేర్చాలి
3. వాక్యాంతంలో ఈ అనే దీర్ఘాచ్చును చేర్చాలి
4. వాక్యాంతంలో ఆ అనే దీర్ఘాచ్చును చేర్చాలి

74. దిగంబర కవిత్వోద్యమంలో 'నగ్నముని' పేరుతో కవితలు రాసినవారు

1. బద్దం భాస్కర రెడ్డి
2. మానేపల్లి హృషీకేశవరావు
3. కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు
4. కొండూరి వీరరాఘవాచార్యులు

75. "రాజశేఖర చరిత్ర" కావ్య కర్త

1. కందుకూరి వీరేశలింగం
2. పింగళి సూరన
3. వేదం వేంకటరాయశాస్త్రి
4. మాదయగారి మల్లన

76. చంద్రుడు దిక్కులనే కొమ్మలెక్కి తన పొడవైన కరములతో నక్షత్రకుసుమాలను అందుకుంటున్నాడు – ఈ వాక్యంలోని అలంకారాలు

1. శ్లేష, రూపకం
2. ఉత్ప్రేక్ష, శ్లేష
3. రూపకం, ఉపమ
4. ఉపమ, దృష్టాంతం

77. పూర్వ, మధ్య మండలాల్లో ‘గోంగూర’గా పిలిచే ఆకుకూరకు దక్షిణ మాండలికంలో పేరు

1. పుంటికూర
2. గోంగూర
3. పుండికూర
4. గోగాకు

78. “పరిఢవింతు ప్రబంధ పరమేశ్వరుని తేవ
సూక్తి వైచిత్రి నొక్కొక్క మాటు”
అంటూ ఎర్రనను గూర్చి ప్రశంసించిన కవి

1. శ్రీనాథుడు
2. జక్కన
3. పోతన
4. రామరాజ భూషణుడు

79. సత్కావ్యము ధర్మార్థ కామ మోక్షములందును, కళలందును నేర్పును, కీర్తిని, ప్రీతిని కలిగించునని కావ్య ప్రయోజనములను గూర్చి చెప్పిన ఆలంకారికుడు

1. మమ్మటుడు
2. అభినవగుప్తుడు
3. భామహుడు
4. ఆనందవర్ధనుడు

80. కింది వానిలో షోడశ 'జ' గణాలతో శోభిల్లే వృత్తపద్యం

1. శార్దూల విక్రీడితం

(2.) చంపకమాల

3. ఉత్పలమాల

4. మత్తేభ విక్రీడితం

81. కింది స్పర్శాక్షరాలలో మూర్ధన్యం

1. ప

2. త

(3.) ట

4. క

82. ఆదిభట్ల నారాయణదాసు రచించిన ఆధ్యాత్మిక విజ్ఞాన వ్యాస సంపుటి

1. మేలుబంతి

(2.) జగజ్జ్యోతి

3. సీమపలుకు

4. నవరసతరంగిణి

83. కార్యకారణ సంబంధం తెలిపే క్రియలను ఇలా అంటారు

1. క్త్వార్థకాలు

2. మతుబర్థకాలు

3. శత్రర్థకాలు

(4.) చేదర్థకాలు

84. “శక్తిర్నిపుణతా లోక శాస్త్ర కావ్యాద్యవేక్షణాత్
కావ్యజ్ఞ శిక్షయాభ్యాస ఇతి హేతుస్తదుద్భవే”
అంటూ కావ్యహేతు ప్రసక్తి చేసిన గ్రంథం

1. కావ్యప్రకాశం (circled)
2. కావ్య మీమాంస
3. ఆంధ్ర శబ్ద చింతామణి
4. సాహిత్య దర్పణం

85. పూర్వము వస్త్ర సామాన్యవాచియైన ‘చీర’ అనే శబ్దం ఇప్పుడు స్త్రీల వస్త్ర వాచకంగా మారడం

1. అర్థ వ్యాకోచం
2. అర్థ గ్రామ్యత
3. మృదూక్తి
4. అర్థ సంకోచం (circled)

86. ‘పనస’ అనే పదానికి ప్రాకృత రూపం

1. పఞ్చాశత్
2. పణసం
3. పణ్ణాసా (circled)
4. పణాస

87. ప్రథమాంధ్ర యక్షగాన కవయిత్రి ‘బాలపాపాంబ’ రచించిన యక్షగానం

1. అక్కమహాదేవి చరిత్ర (circled)
2. గంగా పార్వతీ సంవాదం
3. హేమాబ్జ నాయికా పరిణయం
4. వసంతోత్సవ విలాసం

88. కింది వాటిలో ఛందోదర్పణకర్త పేర్కొన్న ప్రాసభేదము

1. ఎక్కటిప్రాసము
2. సంధిగతప్రాసము
3. స్వవర్గజప్రాసము
4. శప్రాసము

89. 'బుద్ధి జాడ్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్' అని అనుకున్నవారు

1. నిగమశర్మ
2. ప్రవరుడు
3. గుణనిధి
4. సుకుమారుడు

90. 'చిన్న ఇబ్బంది నుండి బయటపడడానికి పెద్ద ప్రమాదాన్ని ఆహ్వానించడం' అనే అర్థంలో వాడే సామెత

1. ఎద్దు ఎండకు లాగ, దున్న నీడకు లాగ
2. ఎద్దు పుండు కాకికి ముద్దా
3. ఎక్కమంటే ఎద్దుకు కోపం, వద్దంటే కుంటికి కోపం
4. ఎద్దు తంతుందని గుఱ్ఱం చాటున దాగినట్లు

91. 'రాముండు' ఈ పదంలోని బిందువు

1. సిద్ధ పూర్ణ బిందువు
2. సాధ్య ఖండ బిందువు
3. సాధ్య పూర్ణ బిందువు
4. సిద్ధ ఖండబిందువు

92. వ్యాకరణ పరంగా 'ప్రాదులు' అని వ్యవహరింపబడునవి

1. ఉపసర్గలు
2. ఉపలక్షణములు
3. ఉప విభక్తులు
4. ఉపక్రియలు

93. "కవనీయం కావ్యం, తస్యభావః కావ్యత్వమ్" అని కావ్య స్వరూపాన్ని నిర్వచించినవాడు

1. అభినవగుప్తుడు
2. రుద్రటుడు
3. దండి
4. రాజశేఖరుడు

94. ధాత్వాదులకు ధాతువులు చేరి విలక్షణమైన అర్థాన్ని బోధించే రూపాలు

1. నిష్పన్న రూపాలు
2. శబ్ద పల్లవాలు
3. ధ్వన్యనుకరణ పదాలు
4. ఆమ్రేడిత రూపాలు

95. ఫ్రెంచి సాహిత్యరంగంలో ఆంద్రీబ్రిటన్ ప్రవేశపెట్టిన వాదం

1. సింబాలిజం
2. సర్రియలిజం
3. ఫెమినిజం
4. డాడాయిజం

96. ‘కృతోత్కంబగు సంస్కృతనామంబు సంబుద్ధి డుజ్జు నకు లోపంబు విభాషనగు’ ఈ సూత్రం ప్రకారం అసాధువైన రూపం

1. ఓ సనంద
2. ఓ గోవింద
3. ఓ బల్లిద
4. ఓ ముకుంద

97. దఫా, కబ్జా, ఖాతా అనేవి ఈ భాషా పదాలు

1. పోర్చుగీసు
2. పర్షియన్
3. ఉర్దూ
4. డచ్చి

98. కింది వారిలో గొప్ప కవిగాను, ఉత్తమ శ్రేణి విమర్శకునిగాను కూడా కీర్తిపొందినవారు

1. దువ్వూరి రామిరెడ్డి
2. విశ్వనాథ సత్యనారాయణ
3. నాళం కృష్ణారావు
4. శ్రీరంగం శ్రీనివాసరావు

99. ‘తాను నేను పదంబుల ద్రుతంబునకు సంశ్లేషంబు లేదు’ అనే బాలవ్యాకరణ సూత్రం ప్రకారం అసాధువైన రూపం

1. తాను జదివె
2. తాఁజదివె
3. తాను వినె
4. తాన్జదివె

100. 'గిన్నెలో పాలున్నాయి' ఈ వాక్యంలోని 'లో' ఈ అర్థమందు ప్రయుక్తమయింది.

1. ఔపశ్లేషికార్థం
2. కలార్థం
3. అభివ్యాపకార్థం
4. వైషయికార్థం

101. కింది వానిలో ఉత్పాద్య కావ్యం

1. వసుచరిత్ర
2. కళాపూర్ణోదయం
3. మనుచరిత్ర
4. రామాయణ కల్పవృక్షం

102. భాష యొక్క స్వాభావికావస్థ

1. మాండలికత్వము
2. శిష్ట వ్యావహారికము
3. గ్రాంథికము
4. ప్రామాణికము

103. సమాసములలో సమానాధికరణమే

1. బహుప్రీహి
2. ద్వంద్వం
3. కర్మధారయం
4. అవ్యయీభావం

104. కింది పద్యపాదాల సరైన క్రమాన్ని గుర్తించండి

(అ) వెన్నునిభంగిఁ జూడ్కులకు వేడ్కయొనర్చెఁ గలంకమత్తతిన్

(ఆ) వెన్నెలవెల్లి పాల్కడలి ప్రేకదనంబునఁ బేర్చి దిక్కులున్

(ఇ) త్పన్నగతల్ప కల్పనము భంగిఁదనర్చెఁ దదంతరంబునన్

(ఈ) మిన్నును ముంపనందు రజనీకరబింబము కుండలీ భవ

1. అ, ఇ, ఆ, ఈ
2. ఆ, ఈ, ఇ, అ (circled)
3. ఇ, ఆ, అ, ఈ
4. ఈ, ఇ, ఆ, అ

105. బాలవ్యాకర్త దృష్టిలో "ప్రాకృతమునకు వర్ణములు...."

1. ముప్పదియాఱు
2. యాబది
3. యాబదియాఱు
4. నలువది (circled)

106. "సుకవుల సూక్తులందు సరసుల్ నెరసుల్ వెదుకంగ బోరు... "
అంటూ విమర్శకుల పట్ల తన అభిప్రాయాన్ని ప్రకటించిన కవి

1. కనుపర్తి అబ్బయామాత్యుడు (circled)
2. నన్నెచోడుడు
3. సంకుసాల నృసింహకవి
4. సింగరార్యుడు

107. కింది వాక్యాలకు సంఘటన క్రమంలోని సరైన అమరికను గుర్తించండి.

(అ) సీత జాడ చెప్పమని ప్రకృతిని ప్రార్థించాడు శ్రీరాముడు

(ఆ) సీతజాడ కనిపించలేదు

(ఇ) ఆమె ఎడబాటును తట్టుకోలేక కన్నీరు మున్నీరుగా విలపించాడు

(ఈ) వనమంతా వెతికాడు

1. ఆ, ఈ, ఇ, అ
2. ఇ, అ, ఆ, ఈ
3. అ, ఈ, ఆ, ఇ
4. ఈ, ఆ, అ, ఇ

108. 'పు, ఫు, బు, భు,' లకు 'ఉత్వంతోగాని, తన్మిత్ర స్వరములతోగాని కూడిన మకారంతో' యతి చెల్లుట

1. వర్గయతి
2. సరసయతి
3. పోలిక వడి
4. రీ విరమము

109. కింది వానిలో – క్త్వార్థకం, 'రీత్యర్థక క్రియావిశేషణం' అయిన వాక్యం

1. అతడు రిక్షాలాగి బతుకుతున్నాడు
2. అద్దం కిందపడి పగిలింది
3. అతడు పొద్దెక్కి నిద్రలేచాడు
4. అతను స్నానంచేసి వారం రోజులయింది

110. 'ఊహాశక్తి ప్రకటనమే కవిత్వము' – అని నిర్వచించిన పాశ్చాత్యుడు

1. కార్లైల్
2. ఆర్నాల్డ్
3. షెల్లీ
4. రస్కిన్

111. అలమేలు మంగ, తిరునాళ్ళు, గొడగూచి అనునవి – ఈ భాషాపదాలు

1. కన్నడము
2. అరవము
3. ఓడ్రము
4. మళయాళము

112. "ద్వంద్వంబునందు ఋకారంబునకు రవర్ణంబు విభాషనగు" ఈ సూత్రమునకు ఉదాహరణ

1. పుత్రపౌత్రులు
2. మిత్ర కళత్రములు
3. పత్ర పుష్పాలు
4. మాత్రపితలు

113. వ్యాకరణ పరిభాషలో 'తపరకరణం' అంటే

1. వర్ణానికి తరువాత 'త' వర్ణం చేర్చడం
2. వర్ణానికి ముందు 'త' వర్ణం చేర్చడం
3. వర్ణానికి ఆదేశంగా 'త' వర్ణం రావడం
4. వర్ణ ద్వయానికి ఆదేశంగా 'త' వర్ణం రావడం

114. “జీవితం కరిగిపోయే మంచు
ఉన్నదాంట్లోనే నలుగురికి పంచు” అన్న ఆధునిక కవి

1. ఆరుద్ర
2. ఆత్రేయ
3. గోపాల చక్రవర్తి (circled)
4. సి. నారాయణరెడ్డి

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.**

తెలుగు సాహితీ సుక్షేత్రమునందు విమర్శనాస్రవంతిని అవతరింపజేసిన భగీరథుడు కందుకూరి వీరేశలింగం. తొలి తెలుగు విమర్శనా గ్రంథమును వెలయించిన కీర్తి మూర్తి ఆయన. పంతులుగారు రచించిన “విగ్రహతంత్ర విమర్శనము” 1876లో వివేకవర్ధని పత్రిక యందు వెలువడినది. ఆంధ్ర వాఙ్మయమున వెలసిన ప్రప్రథమ సాహిత్య విమర్శనా గ్రంథమిదియే.

115. పై గద్యంలో ఈ అలంకారం ఉన్నది

1. ఉత్ప్రేక్ష
2. రూపకం (circled)
3. అర్థాంతరన్యాస
4. అనన్వయం

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.**

తెలుగు సాహితీ సుక్షేత్రమునందు విమర్శనాస్రవంతిని అవతరింపజేసిన భగీరథుడు కందుకూరి వీరేశలింగం. తొలి తెలుగు విమర్శనా గ్రంథమును వెలయించిన కీర్తి మూర్తి ఆయన. పంతులుగారు రచించిన "విగ్రహతంత్ర విమర్శనము" 1876లో వివేకవర్ధని పత్రిక యందు వెలువడినది. ఆంధ్ర వాఙ్మయమున వెలసిన ప్రప్రథమ సాహిత్య విమర్శనా గ్రంథమిదియే.

116. 'వివేకవర్ధని పత్రిక' – ఈ మాటలో ఉన్న సమాసం

1. రూపకం
2. విశేషణ పూర్వపద కర్మధారయం
3. సంభావన పూర్వపద కర్మధారయం
4. విశేషణోభయపద కర్మధారయం

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.**

తెలుగు సాహితీ సుక్షేత్రమునందు విమర్శనాస్రవంతిని అవతరింపజేసిన భగీరథుడు కందుకూరి వీరేశలింగం. తొలి తెలుగు విమర్శనా గ్రంథమును వెలయించిన కీర్తి మూర్తి ఆయన. పంతులుగారు రచించిన "విగ్రహతంత్ర విమర్శనము" 1876లో వివేకవర్ధని పత్రిక యందు వెలువడినది. ఆంధ్ర వాఙ్మయమున వెలసిన ప్రప్రథమ సాహిత్య విమర్శనా గ్రంథమిదియే.

117. వీరేశలింగం పంతులుగారిని భగీరథునిగా భావించుటకు కారణము

1. తొలి తెలుగు సాహిత్య విమర్శనా గ్రంథ రచయిత కావటం
2. సంఘసంస్కరణ దృక్పథం కలిగి ఉండుట
3. కవుల చరిత్ర రచించుట
4. తెలుగులో సాహిత్య విమర్శకు భరతవాక్యం పలుకుట

**కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.**

ఆ నలినాయతాక్షు గడియారమునం దభిసారికా జిఘాం
సా నిరత ప్రసూనశర చాప గుణ ధ్వనులో యనంగ ఘం
టా నినదంబు లయ్యెడ వినంబడియెం గుపి తాబ్జలోచనా
మానసము ల్చలింపఁ బ్రథమ ప్రహ రాపగమ ప్రశంసులై

118. పై పద్యంలో ఈ అలంకారం కనిపిస్తుంది.

1. అర్థాంతరన్యాసం
2. ఉపమ
3. ఉత్ప్రేక్ష (circled)
4. దృష్టాంతం

**కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.**

ఆ నలినాయతాక్షు గడియారమునం దభిసారికా జిఘాం
సా నిరత ప్రసూనశర చాప గుణ ధ్వనులో యనంగ ఘం
టా నినదంబు లయ్యెడ వినంబడియెం గుపి తాబ్జలోచనా
మానసము ల్చలింపఁ బ్రథమ ప్రహ రాపగమ ప్రశంసుల

119. అబ్జలోచన – ఈ పదంలోని సమాసం

1. బహువ్రీహి (circled)
2. ఉపమాన పూర్వపద కర్మధారయం
3. ఉపమానోత్తరపద కర్మధారయం
4. విశేషణ పూర్వపద కర్మధారయం

**కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.**

ఆ నలినాయతాక్షు గడియారమునం దభిసారికా జిఘాం
సా నిరత ప్రసూనశర చాప గుణ ధ్వనులో యనంగ ఘం
టా నినదంబు లయ్యెడ వినంబడియెం గుపి తాబ్జలోచనా
మానసము ల్చలింపఁ బ్రథమ ప్రహ రాపగమ ప్రశంసుల

120. కింది వానిలో 'గుణము' అను మాటకు నానార్థాలు గుర్తించండి.

1. బాణము, విల్లు
2. ప్రయోజనము, దారము
3. నృత్యము, దండ
4. ఓడ కంబము, గుడారము

121. అన్ని వాగ్రూప ధ్వనులు భాషా ధ్వనులు కావు. వాటిని అర్థవంతంచేసేది ఆ ధ్వనుల

1. పూర్వరంగం
2. నిర్మాణక్రమం
3. శ్వాసక్రియ
4. నాదత

122. రసానుభూతి, ఆలోచనాశక్తి, సాహిత్యాభిరుచి అనునవి భాషసాయంతో మానవులకు కల్గే

1. ఉద్దీపన ప్రయోజనాలు
2. సాంకేతిక ప్రయోజనాలు
3. సామాజిక ప్రయోజనాలు
4. సమాహార ప్రయోజనాలు

123. ‘భాషోత్పత్తి’ ధాతువుల మూలంగా జరిగిందని ప్రతిపాదించినది

1. లాటిన్ భాషావేత్తలు
2. ఆంగ్ల భాషావేత్తలు
3. సంస్కృత భాషావేత్తలు
4. ఫ్రెంచ్ భాషావేత్తలు

124. 10+2+3 విద్యాప్రణాళికలో కూడా త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరిగా అమలుపరచాలని నిర్ణయించిన జాతీయ సంస్థ

1. భారతీయ భాషలకేంద్ర సంస్థ
2. యన్. సి. టి. ఇ
3. సి. సి. ఆర్. టి
4. యన్. సి. ఇ. ఆర్. టి

125. తెలుగును ఆధునీకరించడం, పరిపాలనాభాషగా తీర్చిదిద్దడం, మాధ్యమభాషగా అభివృద్ధి పరచడం ధ్యేయాలుగా రాష్ట్రప్రభుత్వం 1966లో నియమించిన సంఘానికి అధ్యక్షుడు

1. పి. ఆదినారాయణ
2. పి.వి. నరసింహారావు
3. వందేమాతరం రామచందరరావు
4. జె.పి.ఎల్. గ్విన్

126. మన విద్యా ప్రణాళికలననుసరించి పాఠశాల విద్యపూర్తయ్యేంత వరకు విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రథమభాషగా అభ్యసించాల్సిన భాష

1. మాతృభాష
2. మాండలికభాష
3. అంతర్జాతీయభాష
4. సంస్కృతభాష

127. మనరాష్ట్ర విద్యాప్రణాళిక (2011) నిర్మాణానికి ఆధారభూతమైన వాటిలో సరియైనది

A) విద్యాహక్కు చట్టం
B) జాతీయవిద్యా ప్రణాళికా చట్రం
C) కోనేరు రామకృష్ణారావు కమిటీ నివేదిక
D) 'ప్రథమ్' నివేదికలు

1. B, C లు సరియైనవి
2. A, B లు సరియైనవి
3. C, D లు సరియైనవి
4. D, A లు సరియైనవి

128. ఒక నిర్ణీత పాఠ్యభాగాన్ని (అంశాన్ని) బోధించడానికి ఛాత్రోపాధ్యాయులు సిద్ధంచేసుకొనే పథకం

1. పీరియడ్ పథకం
2. యూనిట్ పథకం
3. సహపాఠ్య పథకం
4. సమగ్ర పథకం

129. ఒక పాఠ్యాంశం (పాట, పద్యం) విన్నపుడు వానిలోని లయ, రాగం, తాళం, మున్నగు అంశాలకు మెచ్చుకొనే శ్రవణ భేదం

1. చికిత్సా శ్రవణం
(2.) ప్రశంసా శ్రవణం
3. విస్తార శ్రవణం
4. విశ్లేషణా శ్రవణం

130. చక్కని భావవినిమయానికి ఆధారమైనది

(1.) మాట
2. క్రియ
3. చేష్ట
4. హావము

131. మానవుడు సంఘజీవి. సమాజంలో పరస్పర సంబంధాల స్థాపనకు ఆతడు తెలుసుకోవాల్సినది

1. ఇంట్లోని వారితో మాట్లాడేతీరు
2. తన అవసరాల కోసం మాట్లాడేతీరు
(3.) ఇరుగుపొరుగుతో మాట్లాడేతీరు
4. తనకన్న చిన్నవారితో మాట్లాడేతీరు

132. “ఒక రచయిత చెప్పింది తెలుసుకోవడం, అర్థాన్ని, భావాన్ని గురించి ఆలోచించడం, అవి తమకు ఎంతవరకు అవసరమో నిర్ణయించుకోవడమే పఠనం” అన్న అభిప్రాయం వెలిబుచ్చినది.

1. C.I.I.L
2. E.F.L.U
3. C.A.B.E
4. N.C.E.R.T

133. వాగ్రూప భాషకు స్థిరరూపాన్ని కల్పించుటయే

1. లేఖనం
2. భాషణం
3. పాఠనం
4. పఠనం

134. కింది వాక్యాలలో సరియైనది

A. విద్యార్థులకు తెల్సిన పదాలనే మొదట ఉక్తలేఖనంగా చెప్పాలి
B. ఉక్తలేఖనాన్ని ఉపాధ్యాయుడు మూడు పర్యాయాలు చెప్పాలి
C. ఉక్తలేఖనాంశాలను విద్యార్థులు చూసిరాయాలి

1. A, C లు సరియైనవి
2. B, C లు సరియైనవి
3. A, B లు సరియైనవి
4. C మాత్రమే సరియైనది

135. ప్రాథమికదశలో లేఖనం బోధించుటకు అనువైన పద్ధతులు

1. అక్షర, పద, వాక్య పద్ధతులు
2. ప్రత్యక్ష, పరోక్ష పద్ధతులు
3. ఆగమన, నిగమన పద్ధతులు
4. కథా కథన పద్ధతులు

136. ఒక వస్తువు యొక్క భౌతిక స్వరూపాన్ని వివిధ కొలమానాలతో కొలిస్తే అది

1. నికష
2. మాపనం
3. పరీక్ష
4. మూల్యాంకనం

137. ప్రకల్పన పద్ధతిలో ఒక కార్యక్రమం పూర్తిచేసి మూల్యాంకనం చేయడమే

1. కార్యకారణ మూల్యాంకనం
2. రూపణ మూల్యాంకనం
3. ప్రాగుక్తిక మూల్యాంకనం
4. సంకలన మూల్యాంకనం

138. పిల్లల భాగస్వామ్యం, రాతఅంశాలు, ప్రాజెక్టు పనులు, లఘుపరీక్ష అను అంశాల సమాహారమే

1. నిర్మాణాత్మక మూల్యాంకనం
2. ఉపలబ్ధి మూల్యాంకనం
3. మనోవైజ్ఞానిక మూల్యాంకనం
4. అభ్యసన మూల్యాంకనం

139. విద్యార్థి తనకెదురైన ఒక సంఘటన లేదా సన్నివేశాన్ని గురించి రాసే రికార్డు

1. పోర్టుఫోలియో
2. కృషిపుస్తకం
3. సంఘటన రచన
4. ప్రొఫైల్

140. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాగంగా నిర్వహించే రాత పరీక్షలో చేర్చదగిన సామర్థ్యాలు

1. స్వీయరచన – సృజనాత్మకత
2. అభ్యాసవేదికలకు సమాధానాలు
3. ప్రాజెక్టు పనులు
4. విద్యార్థుల రాతపరిశీలనలు

141. "విద్యార్థులు తమ తరగతికి నిర్ధారించిన సామర్థ్యాలను సాధించుటకు బాధ్యత వహించాల్సింది ప్రభుత్వాలు మరియు ఉపాధ్యాయులు" అంటున్నది

1. S.C.E.R.T
2. ఉపాధ్యాయుల సర్వీసునిబంధనల చట్రం
3. రాష్ట్రవిద్యావ్యవహారాల చట్టం
4. విద్యాహక్కు చట్టం (circled)

142. ప్రశ్నలు – వ్యాసక్తుల రూపంలో ఉండే బోధనానంతర కృత్యాలు

1. లేఖా, వ్యాసరచనలు
2. సామర్థ్యశిక్షణలు
3. అభిప్రాయాల పరిశీలనలు
4. నియోజనాలు (circled)

143. శరీరభాగాలైన కాళ్ళు, చేతులు, కళ్ళు, చెవులు, నాసికకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి–వాటి శక్తులను సద్వినియోగంచేస్తే అత్యుత్తమ, ప్రతిభాయుత విద్యనందించవచ్చునన్నవారు

1. మౌలానా ఆజాద్
2. మహాత్మాగాంధీ (circled)
3. కృష్ణకుమార్
4. అయ్యంగార్

144. “బోధన, శిక్షణ సన్నివేశాల్లో ఆలోచనలను పంచుకోవడానికి తోడ్పడే వస్తు సముదాయమే బోధనోపకరణాలు” అన్నవారు

1. ఎడ్గార్‌డేల్
2. చార్లెస్ కౌంట్
3. జాన్సన్ హెర్గ్
4. బ్రౌన్

145. మానవులకు కలిగే అనుభవాలకు ప్రధానమాధ్యమాలు

1. ఆత్మ, మనస్సులు
2. అంతరింద్రియాలు
3. జ్ఞానేంద్రియాలు
4. కరచరణాద్యవయవాలు

146. ఎడ్గార్‌డేల్ అనుభవశంఖువులో శిఖరాగ్రాన పేర్కొన్నవి

1. చలనచిత్రాలు
2. స్థిరచిత్రాలు
3. ప్రదర్శనలు
4. శాబ్దికచిహ్నాలు

147. ఉపాధ్యాయులు, విద్యార్థులు తమకు అవసరమైన సమాచారాన్ని సేకరించడానికి తోడ్పడుతున్న ఆధునిక ఉపకరణం

(1.) కంప్యూటర్

2. టేప్‌రికార్డరు

3. రేడియో

4. బులెటిన్ బోర్డు

148. విద్యార్థుల శ్రవణ భాషణ కౌశలాలను పెంపొందించేది

(1.) భాషాప్రయోగశాల

2. శాస్త్రప్రయోగశాల

3. వస్తుప్రదర్శనశాల

4. సాహిత్యప్రయోగశాల

149. విద్యార్థుల భాగస్వామ్యాన్ని బట్టి సహపాఠ్యకార్యక్రమాల్లో రకాలు

1. తరగతి కార్యక్రమాలు – బాహిరకార్యక్రమాలు

(2.) వైయక్తిక కార్యక్రమాలు – బృందకార్యక్రమాలు

3. విద్యాకార్యాక్రమాలు – అభ్యసనకార్యక్రమాలు

4. అనుబంధకార్యక్రమాలు – అదనపు కార్యక్రమాలు

150. విద్యార్థులకు పదసంపద, పదనిర్మాణ కౌశలాన్ని పెంపొందించగల కార్యక్రమాలు

1. వ్యాకరణనియమాల క్రీడానిర్వహణ
2. సాహిత్యక్రీడల నిర్వహణ
3. పదబంధ ప్రహేళికల నిర్వహణ
4. నాటకీకరణము – పాత్రపోషణము

151. సూక్ష్మబోధన బదలీదశలోని అంశాల క్రమం

1. సహజతరగతి → ఆర్జితనైపుణ్యాలు → స్థూలబోధన → విశ్లేషణ
2. సంశ్లేషణం → స్థూలబోధన → ఆర్జితనైపుణ్యాలు → సహజతరగతి
3. స్థూలబోధన → తరగతిగది → విశ్లేషణము → సంశ్లేషణం
4. ఆర్జితనైపుణ్యాలు → సంశ్లేషణం → సహజతరగతి → స్థూలబోధన

152. విద్యార్థులు తమ జ్ఞానపరిధిని విస్తృతం చేసుకోవడానికి, విరామకాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఉపకరించేవి

1. గౌణవాచకం
2. సృజన
3. పరిపృచ్ఛ
4. ప్రక్రియ

153. వ్యాకరణ బోధనకు ప్రాచీనకాలంనుండి అనుసరిస్తున్న ఒక పద్ధతి

1. ఉదాహరణ పద్ధతి

2. ప్రయోగ పద్ధతి

3. దోష పద్ధతి

(4.) నిగమోపపత్తి పద్ధతి

154. వ్యాసరచనాబోధనకు అనువైన పద్ధతుల్లో ఒకటి

1. అనువాదపద్ధతి

2. అనుభావపద్ధతి

(3.) ప్రయత్నపద్ధతి

4. ఉక్తపద్ధతి

155. 'పాఠశాలలో ఎలాంటి ఒత్తిడిలేకుండా పిల్లలు ఇష్టపూర్వకంగా, ఉల్లాసంగా నిర్వహించే కృత్యమే క్రీడ' అన్నవారు

1. పెర్సీనన్

2. డార్విన్

3. ఫ్రోబెల్

(4.) గల్లిక్

156. పరిమితులకు లోబడిన స్వేచ్ఛ, అవసరమైన వస్తుసామగ్రి, అనుభవాలను సమకూర్చగల వాతావరణం గల ఆధునిక బోధన పద్ధతి

(1.) మాంటిస్సోరిపద్ధతి

2. కిండర్‌గార్డన్‌పద్ధతి

3. మేధోమథనపద్ధతి

4. క్లాస్ పద్ధతి

157. తరగతి బోధనకు తాను తయారుచేసిన ఉపకరణాల శ్రేణికి ఫ్రోబెల్ పెట్టిన పేరు

(1.) గిఫ్ట్స్

2. టాయ్స్

3. టూల్స్

4. స్కేల్స్

158. ప్రాజెక్టు పద్ధతిని ప్రతిపాదించిన విద్యావేత్త ఈ విషయంపై రాసిన ఒకవ్యాసం

1. స్టీవెన్‌సన్ – ద స్ట్రాటజీ ఆఫ్ ఎ ప్రాజెక్ట్

(2.) కిల్ ప్యాట్రిక్ – ద ప్రాజెక్ట్ మెథడ్

3. బల్లార్డ్ – ద ప్రాజెక్ట్ వే

4. కెల్విన్ – ద ప్రాజెక్ట్ అండ్ ఆఫ్టర్ ఇట్

159. కృత్యాధార బోధనలో ఒక సూత్రం

1. పాఠశాల అభివృద్ధిలో పిల్లల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించుట

2. వారాంతాల్లో పిల్లలచే స్వచ్ఛభారత్ కార్యక్రమ నిర్వహణ

(3.) వ్యక్తిగత, జట్టు, పూర్తి తరగతి పనిని అభివృద్ధి పరచుట

4. రూపచిత్రాలు, వైయక్తిక చిత్రాలను గీయించుట

160. వ్యాకరణాన్ని సులభతరం చేయుట, మాండలిక భాషలను వినియోగించుట ద్వారా భాషకు కలిగే ప్రయోజనం

1. భాష స్వరూపాన్ని కోల్పోతుంది

2. భాష అనంతమవుతుంది

(3.) భాష ఆధునికమవుతుంది

4. భాష మరింతక్లిష్టమవుతుంది